# లోకం పోకడ

అన్నపూర్ణ ప్రతిరోజూ, సాయంకాలం గుమ్మం దగ్గర నిల్చుని నిరీక్షిస్తుంది. అతను వస్తాడు. రాక తప్పదు. ఎందుకంటే అతనిల్లు వీళ్ళ ఇంటి ఎదురుగుండానే. ఇనా అతడింకా రాలేదేమో అని ఆమె ఆరాటం. చివరికి ఎప్పుడో వస్తాడు. కానీ ఏం లాభం? ఈమె వైపేనా చూడడు. తల వంచుకొని తన దారంట వెళ్ళిపోతాడు. ఆమెకు ఆశాభంగం. మళ్ళీ మరునాటి ఆశ చివురిస్తుంది. సాయంకాలమౌతుంది. మళ్ళీ వాకిట ప్రతీక్ష—

ఈసారి కూడా తను చూడలేదు!

ఆమె ఇంట్లో కెళ్ళిపోయింది!

"పూర్ణా! ఈ రోజైనా కుర్రాడు చూసాడంటావా?" భర్త విశ్వనాథం అడిగేడు.

"లేదు!" ముక్తసరిగా జవాబు ఇచ్చింది.

"కాదు పూర్ణా! నువ్వు ఎలాగైనా ఆ కుర్రాడ్ని ఆకర్షించి... నేను చెప్పినట్లు చెయ్యి" అన్నాడు.

అసహ్యంగా చూసిందతని వైపు—

తిరిగి ఆమె వైపు చూడలేక విశ్వనాథం కళ్ళు మూసుకొని పడుకున్నాడు.

★ ★ ★

విశ్వనాథం నలభై యేళ్ళ నడివయస్కుడు. ఒక తోట పది యెకరాల భూమి గల స్థితి పరుడు ... తన తండ్రి సంపాదించింది విశ్వనాథంకి వాళ్ళన్నయ్య రామనాథంకి పంచి, తను సంపాదించిన స్వార్జితం... వాళ్ళ కుటుంబంలో ఎవరికి ముందు పిల్లలు పుడితే వాళ్ళకి, లేకపోతే ఆ ఆస్తి ఒక అనాథ శరణాలయానికి చెందేటట్టు వీలునామా రాసి పెట్టేడు విశ్వనాథం వాళ్ళ నాన్న—

విశ్వనాథం అన్నయ్య రామనాథానికి్కూడా పిల్లలు లేరు. అన్నయ్య కంటే ముందు బిడ్డని కని ఆస్తిని చేజిక్కించుకోవాలని తపన—

విశ్వ ప్రయత్నాలు చేస్తున్నాడు విశ్వనాథం బిడ్డ కోసం—

కానీ, పిసినారి తనం వల్ల, తన ప్రయత్నాలు ఏమీ ఫలించటం లేదు. డాక్టర్ని సంప్రదించాడు.

అన్నపూర్ణలో లోపమేమీ లేదు. విశ్వనాథంలోనే ఏదో లోపముంది. మద్రాస్‌లో పెద్ద డాక్టర్స్ దగ్గరకెళ్తే— ఆపరేషన్ చేస్తారు. బిడ్డలు పుట్టే అవకాశం వుందన్నారు— కానీ— డబ్బు ఖర్చవుతుందన్నారట.

విశ్వనాథంకి మతిపోయింది.

డబ్బు ఖర్చు పెట్టాలంటే మనసొప్పలేదు!

అదే మాట భార్యతో అన్నాడు.

"పూర్ణా! మనకి ముందుగా పిల్లలు పుడితే మా నాన్న స్వార్జితం అంతా మనకే వస్తుంది. కానీ మనకి పెళ్ళయి ఏడేళ్ళయినా పిల్లలు పుట్టలేదు. డాక్టర్స్ నడిగితే ఆపరేషన్ చెయ్యాలన్నారు. ఆపరేషన్ పేరు చెప్పి వేలకు వేలు గుంజుతారు. పోనీ ఆపరేషన్ చేయించుకుంటే ఖచ్చితంగా పిల్లలు పుడతారన్న నమ్మకం నాకు లేదు. అయినా

ఈ వారం
శృంగారకథ

లోపం నాకు గాని, నీకు లేదు అన్నారు కదా— అందుకని నువ్వు..." అంటూ నసిగేడు.

"ఏం చెయ్యమంటారండీ?" అన్నపూర్ణ అడిగింది.

"అది కాదు, పూర్ణా! ఊళ్ళో అందరూ కూడా నిన్ను గొడ్రాలు అంటూ ఉంటే..." అని సెంటిమెంట్ దెబ్బ కొట్టేడు విశ్వనాథం.

"చెప్పండి— ఏం చెయ్యమంటారు?"

"ఏం లేదు, ఎదురింటి మేడమీద కుర్రాడు లేడూ.. అతనూ ఒంటరిగానే ఉంటున్నాడు... నువ్వు అతనితో..." అని పూర్తి చేసాడు.

ఏ భార్యకు భర్త అలాంటి సలహా ఇవ్వడు కానీ—

విశ్వనాథం అలా అనేసరికి—

అన్నపూర్ణ కళ్ళల్లో నీళ్ళు తిరిగేయి.

కాలచక్రం నిలిచి పోయినట్టయింది!

తన భర్త ఎంత పిసినారి అయినా, ఎంత లోభి అయినా, స్వంత భార్యని పరాయి మగాడితో— అన్నపూర్ణ ఆలోచించలేక పోయింది. మెదడు మొద్దుబారి పోయింది—!

"తనను అందరూ గొడ్రాలు అంటున్నారంటే? కారణం—తనా?"

ఆరోజుకతని ముఖం చూడలేకపోయింది—

కానీ

విశ్వనాథం రోజూ ఇదే నసుగు—

విసుగుపుట్టిందామెకి —

సరేనంది—, విశ్వనాథం తెగ సంబర పడిపోయేడు. కానీ, ఆ తర్వాత ఏం జరుగుతుందో—? ఊహించలేదు.

విశ్వనాథం మాటకి ఒప్పుకోవడం వల్ల—

ఎదురింటి కుర్రాడ్ని ఆకర్షించడానికి — రోజూ అతనికోసం — నిరీక్షిస్తుంది—కాని అతను ఆమె వైపు కనీసం చూడడు.

★ ★ ★

"పూర్ణా! ఈ రోజు నేనా కుర్రాడ్ని మనింటికి పిలుస్తాను. నువ్వు అతనితో మాట్లాడు" అన్నాడు కాఫీ తాగుతూ విశ్వనాథం. వేడి కాఫీ మొహం మీద కొట్టాలనిపించిందామెకి.

"నేనతనితో రమ్మని చెప్పేసి, సెకండ్ షో సినిమాకెళ్ళి రాత్రి వస్తాను" అంటూ వీధిలోకి వెళ్ళిపోయాడు.

అన్నపూర్ణ భోజనం చేసి వీధి తలుపు వేసొచ్చి పడుక్కుంది—

ఎప్పుడు నిద్ర పట్టిందో తెలీదు, ఎవరో తలుపు తడితే లేచి వెళ్ళి తలుపు తీసింది—

ఎదురుగా ఎదురింటి కుర్రాడు—

"రావచ్చాండీ?" అన్నాడు.

"రండి" అందామె.

అతను లోపలకి వచ్చేడు.

ఇప్పుడే వస్తా! కూర్చోండి—అని కుర్చీ చూపిస్తూ తను లోపలికి—వెళ్ళింది—

అతను కూర్చున్నాడు.


కాస్సేపు పోయిన తర్వాత కాఫీ కప్పులతో

— టి.పి. కులశేఖర్

తిరిగి వచ్చింది.

ఒకకప్పు అతనికిచ్చి, రెండో కప్పు తీసుకొని అతనికెదురుగా సోఫాలో కూర్చుంది.

"చెప్పండి, ఎందుకు రమ్మన్నార్ట—ఆయన చెప్పేరు" ఇబ్బందిగా అన్నాడు.




"ఎలా చెప్పాలో తెలియటం లేదు" అందామె.

"ఏమిటి?" అడిగేడతను.

"మీతో మాట్లాడదామని రోజూ ప్రయత్ని స్తున్నాను— రోజూ మీ కోసం మీరువచ్చే సమయానికి వీధిలో ఎదురుచూస్తున్నాను. కాని మీరు తల దించుకొని వెళ్ళిపోతున్నారు" అందామె.

"నేను అడుగుదామనుకున్నాను కానీ—పరాయి స్త్రీలతో చాలా మర్యాదగా వ్యవహరించడం నా అలవాటు. నేనడిగితే మీరు ఫీలవుతారని అడగలేదు" అన్నాడు.

"మగాడు చెప్పినంత సులువుగా, ఆడది చెప్ప లేదు. అలా చేస్తే తను మలకనై పోతుంది. ఆడదాన్ని ఒక కీలుబొమ్మగా చూస్తాడు మగాడు" అందామె.

"మీరేం చెప్తున్నారో నా కర్థం కావటం లేదు." అన్నాడు.

విశ్వనాథం తనతో చెప్పిందంతా పూసగుచ్చిన ట్టు చెప్పిందతనికి.

అతను అవాక్కయిపోయాడు—

లోకంలో ఇలాంటి వాళ్ళుంటారా? ఆస్తి కోసం భార్యని పరాయివాడితో ఛీ... ఆ ఆలోచనే అసహ్యం వేసింది—విశ్వనాథాన్ని నరికేయాలన్నంత కోపం వచ్చింది—

ఆమె మీద జాలివేసింది—! అదేమాట అన్నాడతను.

"మీరంటే నాకిష్టం..... ఎందుకంటే నేను మిమ్మల్ని ఎన్నోసార్లు కలిసి మాట్లాడదామనుకున్నాను. కానీ అందుకు మీరు కనీసం నావైపు—చూ[illegible] కూడా లేదు. అప్పుడే అనుకున్నా.. మీరు

మంచి వారని కానీ, పెళ్ళి అయిన ఆడది పరాయి మగాడ్ని పొగడడం—లోకం హర్షించదు. కానీ నా భర్తే ఆస్తికోసం పరాయి మగాడితో పిల్లల్ని కనమన్న తర్వాత లోకం ఏమనుకున్నా పర్వాలేదు. పేరుకుమాత్రమే అతను భర్త. ఇక్కా అతనితో నేనుండలేను—మీకు ఇష్టమైతే..నేను మీతోపాటు...ఎక్కడికి రావడానికైనా సిద్ధంగా వున్నాను. మీ గురించి ఏమీ తెలియకుండానే నేను ఇలా అడుకుతున్నానని మీరు అనుకోవచ్చు—నేను మిమ్మల్ని నమ్ముతున్నాను—నా పరిస్థితిఅర్థం చేసుకోగలరనుకుంటా...'' అంది.

విషయం అర్థం చేసుకున్నాడతను—

మీరు చెప్పింది నాకర్థమైంది. సంవత్సరం క్రితం ఏక్సిడెంట్ జరిగి నా భార్య పోయింది. మాకు మూడేళ్ళ పాప వుంది. తను అమ్మ, నాన్నగారి దగ్గర గుంటూరులో వుంటోంది. అదే సమయంలో నాకు ఈ వూరు ట్రాన్సఫర్ అయ్యింది. రాక తప్పలేదు. నేను స్టేట్ బ్యాంక్‌లో పని చేస్తున్నాను. ఆడ మనిషి తోడు లేకుండా... జీవితం గడపడం నాకూ కష్టంగానే వుంది. రెండో పెళ్ళి చేస్కోమని అమ్మ, నాన్నగారు అడుగుతున్నా. అలాగే అన్జెప్పి అలా నెట్టుకొస్తున్నాను— నేను మా వూరు ట్రాన్సఫర్ చేయించుకోవటానికి ప్రయత్నిస్తున్నాను. బహుశా వారం పది రోజుల్లో ఆర్డర్స్ రావచ్చు. మీ వ్యక్తిత్వం నాకు నచ్చింది. మీకు అభ్యంతరం లేకపోతే మీరు నాతో పాటు మా వూరు రావచ్చు. మా పెద్దల సమక్షంలో నేను మిమ్మల్ని పెళ్ళి చేసుకుంటాను'' అన్నాడతను.

అన్నపూర్ణకి అతని మీద అభిమానం రెట్టింపయ్యింది!

''మీ పేరు?'' అడిగిందామె.

''శ్రీనివాస్'' చెప్పేడతను.

ఆమె గురించి అతను అడగలేదు.

''నాపేరు అన్నపూర్ణ'' చెప్పింది.

''బావుంది'' అన్నాడు.

పాతికేళ్ళ పూర్ణకి... తన వయస్సు పద్దెనిమిదికి తగ్గినట్టనిపించింది.

బుగ్గలు ఎరుపెక్కేయి, కళ్ళు... కాలిగోళ్ళని చూస్తున్నాయి!

అది గమనించేడు శ్రీనివాస్.

''వస్తానండి'' అంటూ వెళ్ళిపోయేడు.

ఆ పూట అతన్ని తలుచుకుంటూ పడుకుంది.

పన్నెండయ్యింది.

విశ్వనాథం వచ్చి తలుపు తట్టేడు.

తలుపు తీసింది అన్నపూర్ణ.

''వచ్చేడా అతను?'' బయటి నించి అడిగేడు.

''ఆ!'' అందామె.

''చెప్పేనా?'' అని అడిగేడు.

''చూద్దాం అన్నాడు'' అందామె.

''చూద్దామనడమేమిటి— నా శ్రాద్ధం? ఏదో... సామెత చెప్పినట్టుంది. అయినా పూర్ణా! నువ్వు చొరవ తీసుకొని...'' ఇంకా ఏదో చెప్పయ్యాడు. కానీ ఆమె అతని మాటలు వినకుండా వెళ్ళి... పడుక్కుంది. విశ్వనాథం బయట భోజనం చేసేట్ట అందుకు తను కూడా వెళ్ళి పడుకున్నాడు.



## గప్‌చిప్‌గా జన్మదిన పండుగ

ఎక్స్ సూపర్ స్టార్ రాజేష్ ఖన్నా తన పుట్టిన రోజు పండుగని గప్‌చుప్‌గా ఎవరికీ తెలియకుండా డిశంబర్ 29న చేసుకున్నాడట. కారణం తన వయసు అందరికీ తెలుస్తుందని కాబోలు. కేవలం కొందరిని మాత్రమే అందులో డింపుల్ కపాడియా కూడా వుందట. పార్టీ ముగిసేంత వరకు డింపుల్‌తో మాత్రమే ఒక మూల కూర్చుని మాట్లాడుతూ కన్పించాడట.

★ ★ ★

రోజులు గడుస్తున్నాయి. విశ్వనాథం అన్నపూర్ణని తొందర పెడుతున్నాడు.

శ్రీనివాస్ రోజూ విశ్వనాథం ఇంటికి వస్తున్నాడు. విశ్వనాథం రోజూ అతనొచ్చే టైముకి ఎక్కడికో వెళ్ళిపోతున్నాడు. రోజులాగే... ఆ రోజు కూడా విశ్వనాథం ఎక్కడికో వెళ్ళేడు. శ్రీనివాస్ విశ్వనాథం ఇంటికొచ్చేడు.

వస్తూనే— ''పూర్ణగారూ! గుడ్ న్యూస్. ఈరోజే మన ప్రయాణం, నాకు ట్రాన్స్‌ఫర్ అయిపోయింది. ఇవాళే ఇక్కడ రిలీవ్ అయిపోయాను. పది గంటలకి బస్సుంది. రేపు ఉదయం ఆరు గంటలకల్లా గుంటూరు చేరిపోతాం'' అన్నాడు.

ఆమె కళ్ళు మెరిసాయి. ఆనందం వెల్లి విరిసింది!

★ ★ ★

రాత్రి పన్నెండయ్యింది!

విశ్వనాథం వచ్చి తలుపు తట్టేడు.

తలుపు గడియ పెట్టి లేదు.

ఆశ్చర్యం వేసిందతనికి. ఎందుకంటే పూర్ణ ఎప్పుడూ తలుపు అలా తీసి ఉంచదు. పోనీ ఎదురింటి కుర్రాడు వచ్చేడేమో అనుకున్నాడు. అతను వచ్చినా ఇంతవరకూ ఉండడని నిర్ధారించుకొని— పోనీ ఎదురింటి కుర్రాడి దగ్గరకెళ్ళిందేమో. అతనింటికి వెళ్దామని బెడ్ రూమ్ నుంచి వరండాలోకి వచ్చేడు. అప్పుడు టేబుల్ మీదున్న లెటర్ చూసేడు.

పూజ్యులైన భర్తగార్కి—

నమస్కారములతో—

అన్నపూర్ణ రాయునది. నన్ను క్షమించండి. ఆస్తికోసం నన్ను పరాయి మగాడితో పిల్లల్ని కనమన్నారు. ఇదే విషయం లోకానికి తెలిస్తే— నన్ను పతితగా ముద్రిస్తారు. కానీ మీరు ఆస్తికోసం ఆశపడి ఇవేం ఆలోచించలేదు. మనకున్న ఆస్తి మనకు నాలదని ఇంకా బావుకుని ఏం చేస్తారు? పోనీ మన పేరు చెప్పుకొని ఆ అనాథలైన హాయిగా జీవిస్తారంటే— వాళ్ళకి దక్కకుండా చెయ్యాలని— డబ్బుకోసం కక్కుర్తి పడి మీరు ఆపరేషన్ చేయించుకోకుండా నన్ను అతనితో కలవమన్నారు. పరాయి మగాడితో కలిసిన నన్ను మీరు స్వీకరిస్తారేమో కానీ, పరాయివాడితో కలవమని చెప్పిన మిమ్మల్ని ఇంక భర్తగా అంగీకరించలేను. అందుకే ఎదురింటి శ్రీనివాస్‌తో హాయిగా జీవితం గడపదలచుకున్నాను. మిమ్మల్ని భర్తగా చెప్పుకొని పరాయి మగాడితో పిల్లల్ని కనేకంటే అతనితోనే పిల్లల్ని కని తననే భర్తగా చెప్పుకుంటాను. అందుకే అతనితో వెళ్ళిపోతున్నాను.

మీ

అన్నపూర్ణ

విశ్వనాథం మీద పిడుగుపడ్డట్టయ్యింది

అతని కాళ్ళక్రింద భూమి బద్దలయినట్టనిపించింది

అబోదిబో అన్నాడు

ఊళ్ళో అందరూ ''విశ్వనాథం పెళ్ళాం ఎదురింటి కుర్రాడితో లేచిపోయింది'' అన్నారు.

విశ్వనాథం ఆస్తికోసం తన భార్యని పరాయి మగాడితో పిల్లల్ని కనమన్నాడని వాళ్ళకు తెలీదు.

లోకం దృష్టిలో ''అన్నపూర్ణ శ్రీనివాస్‌తో లేచిపోయింది.''

విశ్వనాథం పెద్దమనిషి!

ఇదీ ''లోకం పోకడ''!